దళారులకు ధాన్యం విక్రయించొద్దు

చౌటకూర్, నవంబర్ 2 : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని నేత నత్తి దశరథ్ అన్నారు. మండలంలోని వెండికోలు, పోసానిపల్లి, బొమ్మారెడ్డిగూడెం, ఉప్పరిగూడెం, శేరిరాంరెడ్డి, బద్రిగూడెం, తాడ్డానిపల్లి గ్రామాల్లో శనివారం డీసీఎంఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏపీఎం శివలక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, కలాలి ఈశ్వర్‌గౌడ్, సార గోవర్ధన్ ముదిరాజ్, నాగుల పల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, నవంబర్ 2 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవ సాయాధికారి అన్నారు. మండలంలోని కానుకుంట, కొత్తపల్లి గ్రామాల్లో ఐకేపీ ఏపీఎం శివకుమార్, మండల వ్యవసా యాధికారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాయకులు నక్క వెంకటేశ్‌గౌడ్, కుమ్మరి వెంకటేశ్, విశాల్‌గౌడ్, విజయ్‌కుమార్, అంజద్ పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా నిర్వహించాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి, నవంబర్ 2 : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి సూచించారు. కంది మండల పరిధిలోని ఆరుట్ల, చిద్రుప్ప, సంగారెడ్డి మండల పరిధిలోని కులబ్‌గూర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాలను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, నాయకులు చేర్యాల ఆంజనేయులు, రఘుగౌడ్, ప్రవీణ్, మోతీలాల్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సదాశివపేటలో..

సదాశివపేట, నవంబర్ 2 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సరస్వతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పాండు నాయక్, ఏవో రమేశ్, ఏఈవో శ్రీదేవి పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోలు చేయాలి

జిన్నారం, నవంబర్ 2 : పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు కొత్తగా తెచ్చిన క్లీనింగ్ మిషన్‌లతో తమపై అధిక పనిభారం పడుతుందని, ఈ మిషన్‌లను తాము వినియోగించలేమని అధికారులకు తెలిపారు. జిన్నారం మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు శనివారం క్లీనింగ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. కాగా, తేమ శాతం 14 నుంచి 15 వచ్చే వరకు ధాన్యం ఆరబోసి, ఆతర్వాత క్లీనింగ్ మిషన్‌లో ధాన్యం వేయమంటున్నారని దీని వల్ల తమపై తీవ్ర పనిభారం పడుతుందని రైతులు తెలిపారు. పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందని కోరారు.

అందోల్‌లో..

అందోల్, నవంబర్ 2 : రైతులకు ధాన్యం విక్రయ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని జోగిపేట ఏఎంసీ చైర్మన్ మక్త జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రోళ్లపాడ్, రాంసాన్‌పల్లి, అన్నాసాగర్, మాసన్‌పల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను స్టేట్ మార్కుఫెడ్ డైరెక్టర్ శేరి జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఏపీఎం మాణిక్యం, సీసీలు లక్ష్మి, మణెమ్మ, మమత, వీర్‌కమార్ తదితరులు పాల్గొన్నారు.

అందోల్: రోళ్ల పాడ్‌లో ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని ప్రారంభస్తున్న జోగిపేట ఏఎంసీ చైర్మన్ మక్త జగన్‌మోహన్‌రెడ్డి

పటాన్‌చెరు : బచ్చుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి

ధాన్యం కొనుగోలు వేగవంతం కలెక్టర్ వల్లూరు క్రాంతి

పటాన్‌చెరు, నవంబర్ 2 : జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తెచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, ఆన్‌లోడింగ్ వెంటనే జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ కొండలరావు, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్‌కుమార్, పీడీడీఆర్‌డీఏ జ్యోతి , కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 2 : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలెక్టర్‌ను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలన్నారు. రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటిని వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహాన్, జిల్లా నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, పౌరసర ఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ కొండల్‌రావు, సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్, నవంబర్ 2 : మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ వహీద్ తల్లి, చింతల చెరువు రాజు తండ్రి ఇటీవల మృతితో శనివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు, మాజీ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

సిర్గాపూర్, నవంబర్ 2 : మండలంలోని కడ్పల్ తండాకు చెందిన రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగింది. విషయం తెలుసుకున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. తోల్యానాయక్‌తండాలో గోవింద్ నాయక్ కుమారుడు చింటు మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు సంజీవరావు పాటిల్, మాజీ సర్పంచ్ భూంరెడ్డి, రాజు, పుండ్లిక్, శంకర్, మాజీ ఉప సర్పంచ్ పండరి, రాములు శివాజీ, చోటురాం ఉన్నారు.

నిజాంపేట్‌లో..

నిజాంపేట్, నవంబర్ 2 : నిజాంపేట్ మండల పరిధిలోని నాగదార్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాశం మోహన్‌రెడ్డి మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట కల్వేర్ మండల మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

కడ్పల్ తండాలో బాధిత కుంటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

రాయికోడ్‌లో..

రాయికోడ్, నవంబర్ 2 : ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పరామర్శించారు. మండల కేంద్రమైన రాయికోడ్,నాగ్వార్,ఖామ్‌జమల్‌పూర్, ఇటిక్యాపల్లి గ్రామాల్లో పర్యాటించారు. ఆయన వెంట రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, సాయికుమార్, శశికుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విఠల్, వరం వైస్ చైర్మన్ తుకారం, నాయకులు బస్వరాజు పాటిల్, మలుపాటిల్, రాజు కుమార్, సందీప్ స్వామి, సంగమేశ్వర్, శ్యాంస న్, మల్లేశం, సలీం,అంజీ ఉన్నారు.



నాయకుడు శాంతయ్య కుటుంబాన్ని పరామర్శ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

మునిపల్లిలో..

మునిపల్లి, నవంబర్ 2: మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంగమేశ్ తల్లిదండ్రులు మృతి చెందారు. శనివారం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ కుమారుడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్ ఉన్నారు.

దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం

చౌటకూర్, నవంబర్ 2 : క్రీడలు దేహదారుఢ్యానికి, మానసికోల్లాసానికి దోహదపడుతాయని జోగిపేట సీఐ అనిల్‌కుమార్ అన్నారు. చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, మైనార్టీ గురుకులాల్లో చదువుతున్న మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జోగిపేట పోలీసు సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడలను సీఐ అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వట్‌పల్లి, అందోలు, పుల్కల్, చౌటకూర్ మండలాల్లోని మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రీడోత్సవాలకు తరలివచ్చారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతల జట్లకు పోలీసుల అధ్వర్యంలో బహుమతులను అందజేశారు. జడ్పీహెచ్ఎస్ గజిటెడ్ హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈవో కృష్ణారెడ్డి, పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు సీ.మోహన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు బర్కత్‌పల్లి భద్రప్ప, పల్లె శ్రీనివాస్‌గౌడ్, అరుణ, పీఈటీలు గాండ్ల రాజు, కొల్కూరి నగేశ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జోగిపేట సీఐ అనిల్‌కుమార్

సర్వేను పక్కాగా చేపట్టాలి

సంగారెడ్డి, నవంబర్ 2 : సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యూమరేటర్లు పక్కాగా నిర్వహించేందుకు కార్యకర్తలు సహకరించాలని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి సూచించారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నియోజకవర్గాల వారీగా సర్వేపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలారెడ్డి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ వివరాలను అడిగి తెలుసుకొని నమోదు చేయించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హులైన వారికే దక్కుతాయన్నారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పా నగేశ్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నిర్మలారెడ్డి

DOCUMENT LOST

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **గడిల ఆశిరెడ్డి తండ్రి పుల్లారెడ్డి** గారి సేల్ డీడ్ నం. 1212 OF 2005 తేది 12.05.2005 మరియు లింక్ డాక్యుమెంట్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 898 OF 1982 తేది: 06.09.1982 ప్లాట్లను వారు కొనుగోలు చేశారు. పై రెండు రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు రేజింతల్ నుండి సదాశివపేట వరకు నేను ఇల్లు మారుతుండగా దారిలో పోయినవి మరియు నేను ఎంత వెతికినా కనబడలేదు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే దయచేసి నా క్లయింట్‌ని సంప్రదించండి. లేదా ప్రచురణ తేది నుండి 15 రోజుల లోగా నన్ను సంప్రదించండి.

MD. **జుల్ఫికర్ హుస్సేన్ వసీయ సుల్తానా,**
అడ్వకేట్, సదాశివపేట్,
సెల్ నం.: 9440206272

రసాయన వ్యర్థాల కాల్చివేతపై పీసీబీ ఆరా

బొల్లారం, నవంబర్ 2: పట్టపగలే ఘన వ్యర్థాల కాల్చివేత శీర్షికపై పీసీబీ అధికారులు స్పందించారు. శనివారం రీజినల్ కార్యాలయం అధికారి కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు పీసీబీ టీమ్ సభ్యులు ఆసియా, నర్సింహులు బొల్లారం పారిశ్రామికవాడలోని రసాయన ఘన వ్యర్థాలు కాల్చివేసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ మేరకు పీసీబీ ఏఈఎస్ టీం సభ్యులు మాట్లాడుతూ సామాన్య జనాలకు ఇబ్బంది కలిగించేలా బహిరంగ, నిర్మానుష్య ప్రదేశాల్లో విచ్చలవిడిగా రసాయన ఘన వ్యర్థాలను కాల్చివేయడం నేరమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఘటనకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కారకులైన పరిశ్రమలను గుర్తించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పారిశ్రామిక వాడలో ఘన వ్యర్థాలను కాల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సభ్యులు

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్

సంగారెడ్డి, నవంబర్ 2 : దళితుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని జిల్లా కమిటీ సమావేశం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. రాబోయే కాలంలో దళితుల సమగ్ర అభివృద్ధికి సంఘం తరపున పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షుడు శివకుమార్, మల్లేశం, రాజు, సహాయ కార్యదర్శులు ప్రవీణ్, దాసు, సభ్యులు దత్తు, జయరాం, ప్రవీణ్, మహేశ్, నరేశ్, నాయకులు నాగరాజు, ఆనంద్, దశరథ్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అతిమేల మాణిక్

అల్లుడిని చంపిన అత్త అరెస్టు

నారాయణఖేడ్, నవంబర్ 2 : మద్యం తాగి కూతురును హింసిస్తున్నాడనే కారణంతో అల్లుడిని హత్య చేసిన అత్తను అరెస్టు చేసిన ఘటన నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై విద్యాచరణ్‌రెడ్డిల కథనం ప్రకారం.. నారాయణఖేడ్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన దొంతి మహేశ్(32)కు పదేండ్ల కింద సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన లావణ్యతో వివాహం జరిగింది. మహేశ్ మద్యానికి బానిసై ప్రతిరోజు భార్యను వేధింపులకు గురి చేస్తుండడంతో ఆమె తరచు పుట్టింటికి వెళ్లడం మహేశ్ అక్కడికి వెళ్లి భార్యతో గొడవపడేవాడు. తన తండ్రి పేరిట ఉన్న రెండు ఎకరాల భూమిని అమ్ముతాననే విషయాన్ని మహేశ్ ప్రస్తావించడంతో అందుకు లావణ్య అంగీకరించకపోవడంతో గొడవకు దిగిన మహేశ్ తన చిన్నకూతురిని వేడి నీళ్లలో వేయడంతో తీవ్రంగా గాయపడింది. గాయపడిన చిన్నారిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానకు తరలించిన క్రమంలో మహేశ్ అక్కడికి వచ్చాడు. ముందే పన్నిన పథకం ప్రకారం మహేశ్ అత్త వీర మణి తనకు తెలిసిన కిష్టయ్య సాయంతో మహేశ్‌ను రాయిపల్లి రోడ్డు ప్రాంతంలో గల మెట్రో దాబా సమీపంలోని చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ మహేశ్‌కు మద్యం తాగించి ప్లాస్టిక్ తాడుతో ఉరిబిగించారు. ముఖంపై బండరాయితో మోది హత్యచేశారు. ఈమేరకు నిందితులను విచారించగా నేరం అంగీకరించారని, ఇద్దరిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

ఈజీఎస్‌తో నిరుపేదలకు ఉపాధి

కోహీర్, నవంబర్ 2 : నిరుపేదలకు ఉపాధి మార్గం చూపించడం కోసమే జాతీయ ఉపాధిహామీ పథకం అమలు చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీ బాల్‌రాజ్ అన్నారు. శనివారం కోహీర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా రూ.5.51కోట్ల వ్యయంతో చేపట్టిన ఈజీఎస్ పనులపై 15వ విడుత ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ బాల్‌రాజ్ మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనుల్లో అవకతవకలను గుర్తించేందుకు ప్రజావేదికను ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనంతరం ఉపాధిహామీ పథకం అమలు, సామాజిక తనిఖీ, ప్రజావేదికపై జిల్లా అదనపు కలెక్టర్ మనోజ్‌కు వివరించారు. విజిలెన్స్ అధికారి నాగేశ్వర్‌రావు, ఎస్క్యూసీవో ఎం.శ్రీలత, ఎంపీడీవో భారతి, ఏపీవో సునందరావు, టీఏలు, ఎఫ్ఏలు, కార్యదర్శులు, బృందం సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి

ఝరాసంగం, నవంబర్ 2 : తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో పయనించి ఉన్నత స్థానంలోకి వెళ్లాలని జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంత్ విద్యార్థులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విధి నిర్వహణలో భాగంగా అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ శనివారం ఝరాసంగం మండలం ఎల్లోయి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించి పోలీసు అధికారులను సన్మానించారు. ఎస్సై నరేశ్, ఉపాధ్యాయులు గోపాల్, ప్రవీణలత, అశోక్, రామకృష్ణ, మల్లేశం, తుక్కప్ప తదితరులు ఉన్నారు.



సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు నగేశ్వర్, ఉపాధ్యాయులు

స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థులకు కౌన్సెలింగ్ పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 2 : డీఎస్సీ-2024 నియామకాల్లో భాగంగా 25 మంది అభ్యర్థులకు శనివారం కౌన్సిలింగ్ పూర్తి చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరి అభ్యర్థులకు 1:1 మెరిట్ ప్రకారం 25 మంది కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వారికి నియామక పత్రాలను అందజేశారు. విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

హత్నూర, నవంబర్ 2 : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలర్చుకోవాలని మాధవానంద సరస్వతీ స్వామిజీ సూచించారు. శనివారం మండలకేంద్రమైన హత్నూరలో పురాతన గణనాథుడి ఆలయ నిర్మాణ పనులకు పూజలు చేశారు. అనంతరం సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలుచేసి ఆలయంలో నూతనంగా నిర్మించిన సీతారామాలయాన్ని పరిశీలించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఎట్టకేలకు తాగునీటి సరఫరా పునరుద్ధరణ

జహీరాబాద్, నవంబర్ 2 : జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం, అందోల్ నియోజకవర్గంలోని రాయికోడ్ మండలాల్లో ప్రజలు పడ్డ క'న్నీటి కష్టాలు' ఎట్టకేలకు తొలిగిపోయాయి. రెండు నెలలుగా ఆయా మండలాల్లోని దాదాపు 75 గ్రామాలకు మిషన్ భగీరథ పథకం కింద తాగునీరు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఆయా మండలాలకు తాగునీటి సరఫరా చేసేందుకు నియమించిన క్షేత్రస్థాయిలో పని చేసే తాత్కాలిక కార్మికులకు తొమ్మిది నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలను చెల్లించలేదు. ఈ విషయమై సంబంధిత మిషన్ భగీరథ జిల్లా అధికారులు దృష్టికి కార్మికులు తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ఆందోళన దిగారు. దీంతో ఆయా మండలాలకు తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం రాత్రి సంబంధిత జిల్లా అధికారులు కార్మికులను న్యాల్‌కల్ మండలం హద్నూర్ పోలీస్‌స్టేషన్‌కు రప్పించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని వారిపై ఒత్తిడి తీసుకువచ్చారు. వేతనాలు చెల్లిస్తేనే తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని కార్మికులు చెప్పడంతో అధికారులు పోలీస్‌స్టేషన్ నుంచి నేరుగా రాఘవపూర్ ఫిల్డర్ బెడ్‌కు వెళ్లారు. శనివారం ఒక నెల వేతనాన్ని చెల్లిస్తామని, మరో పదిహేను రోజుల్లో మరో ఆరు నెలల వేతనాలను చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళనను విరమించారు. ఆయా మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను కార్మికులు పునరుద్ధరించడంతో ప్రజలు పడిన తాగునీటి ఇబ్బందులు తొలిగిపోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.

కార్మికులతో చర్చలు జరుపుతున్న మిషన్ భగీరథ జిల్లా అధికారులు

రాచన్నస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

కోహీర్, నవంబర్ 2 : కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం బడంపేట రాచన్నస్వామిని జిల్లా జడ్జి భవానీచంద్ర దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న నందీశ్వరుడి విగ్రహం వద్ద కార్తిక దీపాలను వెలిగించారు. ఆలయ గర్భగుడిలోని శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన జడ్జి భవానీ చంద్రకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈవో శివరుద్రప్ప, జగదీశ్వర్‌స్వామి, శివానంద్, దయానంద్, తదితరులు ఉన్నారు.

బడంపేట రాచన్నస్వామికి పూజలు నిర్వహిస్తున్న జిల్లా జడ్జి భవానీచంద్ర

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

బొల్లారం నవంబర్ 2 : దీపావళి పండుగ వేళ ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీలో చోటుచేసుకుంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి బాధితుడు మున్నా యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, స్థానికులు శేఖర్, పద్మ, ధనుంజయ్, మెట్టు యాదవ్, బీనయి, కమలేశ్, అజయ్, బస్తీ వాసులు ఉన్నారు.

అవినీతి నిర్మూలనపై సదస్సు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 2 : అవినీతి రహిత దేశం కోసం మరో స్వతంత్ర పోరాటం చేయాలని స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. శనివారం తారా కళాశాల కామర్స్ విభాగం, యూకో బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగధీశ్వర్, కామర్స్ విభాగాధిపతి జ్యోతి, కేరీర్ గైడెన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ రత్న ప్రభాకర్, అధ్యాపకులు మల్లిక, రవీందర్, లావణ్య, శ్యామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జహీరాబాద్, నవంబర్ 2: అత్యవసర పరిస్